# సింగిల్ పేజీ కథలు

పద్దెనిమిది ఏళ్ళ అమ్మాయి కాషాయరంగు చీర కట్టుకుని తలమీదుగా కొంగు కప్పుకుని, చేతిలో చిన్న తంబూరాతో ఒక అంబ్రెల్లా కింద ఉన్న గట్టుమీద కూర్చుని ఉంది. చక్కటి మనిషేమో ఆ వేషంతో అచ్చం బొమ్మలాగే ఉంది. అందరూ ఒకటి, రెండు నిమిషాలు ఆపిల్ల వైపు చూసి

''అచ్చం బొమ్మలాగే ఉంది కదూ? ఎలా కదలకుండా కూర్చుందో?''

''రెండు గంటల పైనే అయింది. అదే పోజులో..ఏమాత్రం కదలకుండా పాపం చాలా కష్టమే..'' అనుకుంటూ వెళ్తున్నారు.

ఎప్పుడో తప్ప కనురెప్పలు కూడా సాధ్యమైనంతవరకూ ఆర్పకుండా కూర్చున్న ఆ అమ్మాయిని మెచ్చుకోకుండా ఉండలేకపోయాను. పార్కుల్లో ఈమధ్య అలాక దలకుండా నుంచుని, కూర్చుని కొంతమంది కొత్తరకం జీవనోపాధికి నాంది చుట్టా రని ఆమధ్య పేపర్లో చదివాను. కానీ చూడడం ఇదే ప్రథమం. సంపన్నుల కొత్త హాబీ కాబోలు ఇలా ప్రాణం ఉన్న బొమ్మలని అమర్చడం. జంతువులనే సర్కస్‌లో చూపించకూడదు. వాటిచేత సర్కస్‌ఫీట్స్ చేయించడానికి హింసించకూడదు అంటూ నినాదలు చేస్తోంటే. ఇలా ఏకంగా మనుష్యులనే బొమ్మలుగా మార్చి మూడేసి గంటలు కూర్చోబెట్టడం..ఏనిమల్ క్రూయల్టీ ప్రివెన్షన్ సంస్థ వాళ్ళు దీన్నేమంటారో? ఆఖరికి మనిషి కూడా ఓ జంతువేనా? మనిషిని ప్రాణం ఉన్న బొమ్మ అని ఇందుకే అంటారా? పాపం ఆ అమ్మాయికి చెయ్యడానికి ఇంతకంటే మంచి పనేమీ దొరకలేదా?

## ప్రాణం ఉన్న బొమ్మ

ఆరోజు నా మిత్రుడు శేఖర్ చెల్లెలి ళ్ళి రిసెప్షన్. ''కాస్త తొందరగా వచ్చెయ్యి కాస్త నాకు ఎరేంజ్‌మెంట్స్‌లో హెల్ప్ నూ ఉంటుంది, అతిథులు వచ్చే ముందు కాస్సేపు కబుర్లు చెప్పుకోవచ్చు'' అని ఖర్ పదేపదే చెప్పడంతో, ఆరోజు ఆఫీసునుంచి ఓ అరగంట ముందుగా బయ డదాం అనుకున్నా. అలా అనుకోవడం వల్లేమో అరగంట ముందు కాదుకదా అ ట్ పనితగిలి గంట లేటయింది. నేను ఆఫీస్ నుంచి వచ్చేటప్పటికి రాధ, పిల్లలు యారై కూర్చుని నాకోసం ఎదురు చూస్తున్నారు. నేను గబగబా స్నానం చేసి బట్ట కూర్చుకుని రిసెప్షన్ జరిగేప్రదేశం చేరుకునే టప్పటికి ఏడుంపావు అయిపోయింద అతిథులు ఒక్కొక్కరే వస్తున్నారు అప్పుడే. నేను శేఖర్ దగ్గరికి వెళ్ళిపోయాను, రా , పిల్లలనీ అక్కడే ఉన్న కుర్చీలో కూర్చోమని.

శేఖర్ వాళ్ళు చాలా సంపన్నులు. ఎరేం మెంట్స్ చూస్తుంటే కళ్ళు చెదిరాయి. పెద్దగ్ర డ్‌లో ఓ వారగా డయాస్ కట్టారు. డయాస్ వె కవైపు పక్కల పువ్వులు, రకరకాల డిజైన్లతో అ చ్చి ఉన్నాయి. డయాస్ ముందు వందల సంఖ్యలో వరుసగా పేర్చిన కుర్చీలు, పొడుగునా తివాచీలు, రెండువైపులా రకరకాల పువ్వుల కుండీలు, క్రోటన్స్ కు లు, ఎంట్రెన్స్‌లో చక్కటి వినాయకుని విగ్రహం, సన్నగా, మంద్రగా షహనా ంతో ఆహ్లాదంగా ఉంది. భోజనాల ఏర్పాట్లు ఒక పక్కగా ఏర్పాటు చేశారు. పె ఆవరణలో స్నాక్స్ స్టాల్స్, డిన్నర్ కౌంటర్స్, ఐస్‌క్రీం, ఎక్స్‌ప్రెస్సో కాఫీ..పాన్..మ నీళ్ళు అన్నీ నీట్‌గా ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయబడ్డాయి. రకరకాల ఫ ు ఘుమలతో నిండి ఉంది ఆ ప్రదేశమంతా. స్నాక్స్ వేడి వేడిగా తయారవుతున యి. అంత గ్రాండ్‌గా జరిగే పెళ్ళి ళ్ళకి వెళ్ళడం తక్కువే. అందుకే ఆ ఎరేంజ్ ట్స్ నాకు మహా అద్భుతంగా ఉన్నాయి. పిల్లలయితే మరీ ఎక్సయిటింగ్‌గా గ్ర డ్‌లో తిరుగుతూ ఆడుకుంటు న్నారు. 'ఎవ్వరూ ఇన్ని పదార్థాలని రుచి కూడా డలేరేమో' అనుకున్నాను. శేఖర్‌తో పాటు అన్ని స్టాల్స్ దగ్గరా కప్పులు, ప్లేట్లు, స న్స్, అన్నీ ఉన్నాయా అని గమనిస్తూ. సలాడ్ ఎరేంజ్‌మెంట్ ఎంతో అద్భు గా ఉంది. కాకర, గుమ్మడి, ముల్లంగి అన్ని కూరలతో పూవులు ఆకులు తం రుచేసి గ్రౌండ్ మధ్యలో అమర్చారు. ఎరేంజ్‌మెంట్స్ అన్నీ సవ్యంగా ఉన్నాయని ాసుకుని శేఖర్ ఫొటోల కోసం వెళ్ళిపోయాడు. తర్వాత కూడా తను గ్రౌండ్‌లో , భోజనాల దగ్గరా తిరుగుతూ వాళ్ళ ఫ్రెండ్స్‌నీ, వచ్చిన అతిథులనీ పలకరించడ బిజీ అయిపోయాడు. నేను, రాధ కొంతమంది ఫ్రెండ్స్ డయాస్ ముందు వేసి న్న కుర్చీల్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాము. మెల్లిమెల్లిగా అందరూ డిన్న ముగించుకుని ఇళ్ళదారి పడుతున్నారు. ఆఖరున డిన్నర్ తీసుకోవచ్చని నేను, మ కొంతమంది శేఖర్ కోసం ఎదురుచూస్తున్నాము. రాధ పిల్లలకి భోజనం పెట్టించి సుకువచ్చింది.

''నాన్నా, నాన్నా మీరా బొమ్మ ఎంతో బావుంద దూ'' రాజేష్ హఠాత్తుగా అడిగాడు.

''బొమ్మా! నేను చూడలేదే?''

''అది బొమ్మ కాదు. నిజమైన మనిషే..అలా దలకుండా కూర్చుంది'' దినకర్ నవ్వుతూ అన్నాడు.

నేను లోపలికి వచ్చేటప్పుడు గమనించనే లేద ఆ బొమ్మే రిసెప్షన్‌లో పెద్ద ఎట్రాక్షన్ అట. అందరూ ఆ అమ్మాయి చ ట్టూ తిరిగి కదులుతుందా లేదా..ఎంతసేపు అలా కదలకుండా ఉంటుంది అ సర్కస్‌లో జంతువుని చూసినట్టు చూస్తున్నారట. ''నువ్వు చూడకపోతే ..వెళ్ళి చూద్దాం'' దినకర్ అన్నాడు.

రాధ కూడా చూడలేదు అందరు కలిసి అటువై నడిచాం.

''మీరిక్కడున్నారా?..రండి భోజనాలు చేద్దాం..దాదాపు వచ్చేవాళ్ళంతా వచ్చి వెళ్ళిపోయినట్టే..'' శేఖర్ మాదగ్గరికి వస్తూ అన్నాడు.

''శేఖర్ ఇది దారుణంరా..ఓ మనిషిని ఇలా బొమ్మలా కూర్చోపెట్టి సర్కస్‌లో జంతువులా ప్రదర్శించడం'' అన్నాను నేను.

''ఈమధ్య ఇదో ఫేషన్..లేకపోతే కళ అను..వాళ్ళకి డబ్బు అవసరం..పిలిపించే వాళ్ళకి పార్టీలో ఓ కొత్తదనం అవసరం'' శేఖర్ నా మాటలని అడ్డుకుంటూ తేలిగ్గా అన్నాడు. అయినా నాకెందుకో ఓ మనిషిని ఇలా బొమ్మలా పదిమంది ముందు ప్రదర్శించడం అన్నది మింగుడు పడటం లేదు.

''ఈమధ్య ఇది కొత్త ఫేషన్ అయింది. మొన్న మా ఆడిటర్‌గారింట్లో ఇద్దరు అమ్మాయిలని పెట్టారు. ఓ సీత..ఓ కోయపిల్ల.'' దినకర్ అన్నాడు.

ఒకటి, రెండు స్టాల్స్‌లో స్నాక్స్ రుచి చూసి తిన్నగా డిన్నర్‌కి వెళ్ళిపోయాను.

శేఖర్ తిరుపతిలో చెల్లెలి పెళ్ళి విశేషాలు చెప్తున్నాడు. అప్పుడే మీరా వేషంలో కూర్చున్న అమ్మాయి భోజనానికి వచ్చింది. ఓ వారగా నిలబడి తింటోంది. నాకెందుకో ఆ అమ్మాయితో మాట్లాడాలనిపించింది.

''ఏమ్మా..అలా అందరూ వింత జంతువుని చూసినట్టు చూస్తోంటే కదలకుండా కూర్చోడం కష్టం కదా..వేరే ఏదైనా పని చేసుకోవచ్చుకదా?''

ఆ అమ్మాయి చిన్నగా నవ్వింది. ''బి.ఏలు, ఎమ్మెలకే ఉద్యోగాలు లేవుసార్. ఇంటర్ కూడా దాటని నాకు ఏం ఉద్యోగం వస్తుంది. మేం ఓ గ్రూప్‌గా చేరి ఈ పనికి అలవాటు పడిపోయాం..మొదట్లో మీరన్నట్టు చుట్టూ తిరిగి చూస్తోంటే ఇబ్బంది అన్పించేది. ఇప్పుడు అందేం లేదు. ఆ సమయంలో నిజంగానే మేం బొమ్మలమయిపోతాం ఏం ఫీలింగ్ లేకుండా. వారంలో ఒకరోజు పనిదొరికినా వారం పూర్తిగా తిండికి లోటు లేకుండా గడిచిపోతుంది''

ఖాళీగా ఉండే రోజుల్లో ఏదో చిన్న చిన్న పనులు చేసుకుని కొంత సంపాదిస్తాం. అన్ని కళల్లాగే ఇదీ ఒక కళేసార్. ''అంగడి బొమ్మలం'' కాకుండా ఇలా ఈ బొమ్మల వేషం మమ్మల్ని కాపాడుతోంది'' ఆ అమ్మాయి మాటల్లో నిజం లేకపోలేదు అన్పించింది. మానం, అభిమానం పోగొట్టుకోకుండా చేసే పని ఏదయినా మంచిదే. 'కూటి కొరకు కోటి విద్యలు' అన్నారు. అందులో ఇదొకటి.

-ఎం.నాగలక్ష్మి (సూరత్)